27-06-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక

ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 268 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి




డ్రగ్స్, గంజాయి రహిత
రాష్ట్రం కోసం నేటి నుండి
పని మొదలు పెడుతోంది.
తెలంగాణ భూభాగంలో..
ఒక్క గంజాయి మొక్క
మొలిచినా..
డ్రగ్స్ తో రాష్ట్రంలోకి ప్రవేశించినా..
ఇక పై EAGLE నిశితంగా
గమనిస్తుంది..
తస్మాత్ జాగ్రత్త.
శిక్షణ పొందిన గద్దలు..
తెలంగాణ భూభాగాన్ని..
నిత్యం జల్లెడ పడతాయి..
గంజాయిని గమనించినా..
డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా..
క్షణంలో పట్టేస్తాయి..
డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం..
ప్రజా ప్రభుత్వంతో
ప్రతి ఒక్కరు కలిసి నడవాలని
కోరుతున్నాను.

# తస్మాత్ జాగ్రత్త

**మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని "అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" సందర్భంగా ఒక సందేశంలో కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

ఒకనాటి ఉద్యమాల గడ్డ తెలంగాణ మాదక ద్రవ్యాల మహమ్మారికి అడ్డాగా మారకూడదన్న లక్ష్యంతో ఇకనుంచి రాష్ట్రంలో ఒక మొక్క గంజాయి మెలిచినా ఇట్టే కనిపెట్టే "Elite Action Group For Drug Law Enforcement" (Eagle) ను ఏర్పాటు చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచంతో పోటీ పడే ఒక ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత తెలంగాణను నిర్మించుకోవడంలో ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం" పురస్కరించుకుని తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో, తెలంగాణ వికలాంగులు, సీనియర్

...మిగతాది 2 లో

## ఆపరేషన్ సిందూర్
# మా హక్కు




- **చైనా గడ్డనుంచే పాక్‌పై నిప్పులు చెరిగిన రాజ్‌నాథ్**
- **పహల్గాం ప్రస్తావన లేదని అసంతృప్తి**
- **చైనా సదస్సులో సంతకం చేయని రాజ్‌నాథ్ సింగ్,**

**జయభేరి, బీజింగ్, జూన్ 26:**

భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి చైనాలో పర్యటిస్తున్నారు. కానీ SCO సమ్మిట్ సంయుక్త ప్రకటనపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. నివేదిక ప్రకారం, భారతదేశం ఈ ప్రకటనలో సరిహద్దు దాటి జరుగుతున్న పాకిస్తాన్ ఉగ్రవాదం సమస్యను చేర్చాలని, పహల్గాంలో ఉగ్రదాడిని ప్రస్తావించాలని కోరింది. అక్కడ అలా జరగలేదు. అదే సమయంలో రాజ్‌నాథ్ సింగ్ దాయాది పాకిస్తాన్‌కు మరో షాక్ ఇచ్చారు. ఆయన పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్‌ను కూడా కలవలేదుక్వింగ్దాలో జరిగిన SCO సమావేశంలో భారత్, పాకిస్తాన్, చైనా సహా 10 సభ్య దేశాలకు చెందిన రక్షణశాఖ మంత్రులు పాల్గొన్నారు. అయితే సమ్మిట్ అనంతరం రూపొందించిన జాయింట్ డాక్యుమెంట్ లో ఉగ్రవాదంపై భారత్ చెప్పిన పాయింట్లు లేకపోవడం సంతకం చేయడానికి రాజ్ నాథ్ సింగ్ నిరాకరించారు. ఉగ్రవాదంపై అంతా కలిసి రావాలని భారత్ చేస్తున్న ప్రయత్నాలు నీరుగారిపోతున్నట్లు అనిపించి రాజ్‌నాథ్ సింగ్ కేంద్రం వైఖరిని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. గతంలో భారత్ ఉగ్రవాదం సమస్యను పలుమార్లు ప్రపంచ

...మిగతాది 2 లో

## స్పేస్ స్టేషన్‌లో అడుగు పెట్టిన శుభాంశు శుక్లా



**జయభేరి, పాట్నా, జూన్ 26:**

గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ను చేరుకున్నారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా ISSతో విజయవంతంగా అనుసంధానమయ్యారు. గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా, భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ , వ్యోమగామి, యాక్సియం4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకు ప్రయాణించి భారత అంతరిక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. ఈ మిషన్ ద్వారా, 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండవ భారతీయుడిగా, ISSను సందర్శించిన మొదటి భారతీయ వ్యోమగామిగా గుర్తింపు పొందారు. యాక్సియం4 (Axiom4) వాణిజ్య అంతరిక్ష మిషన్, అమెరికా యాక్సియం స్పేస్ సంస్థ నిర్వహణలో, ఇస్రో, నాసా, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ESA) సహకారంతో జరిగింది. జూన్ 25, 2025, భారత కాలమానం ప్రకారం

...మిగతాది 2 లో



## నాలుగు రోజుల ముందుగా పెన్షన్

**జయభేరి, విజయవాడ, జూన్ 26:**

ఏపీలో పింఛన్‌దారులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. వృద్ధులు, దివ్యాంగులకు నేటి నుంచి జులై నెల రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. జులై నెల రేషన్‌ను 4 రోజుల ముందుగానే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వృద్ధులు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ సైతం చేయాలని ప్రభుత్వ నిర్ణయం. తీసుకుంది. జూన్ నెలలో సమస్య దృష్ట్యా ముందుగానే డోర్ డెలివరీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అయితే గత నెలలో సమాచార లోపం వల్ల వృద్ధులు రేషన్ డిపోలకు వచ్చారని అధికారులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక పింఛను ఇస్తున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో నిలిచింది.

...మిగతాది 2 లో

# ప్రమాదంలో భారతదేశం...!?

పేజీ 2

# డబుల్ ఇంజన్ సర్కార్తో రాష్ట్ర ప్రగతి పరుగులు



- **శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వంతోనే అభివృద్ధి**
- **రూ.430 కోట్లతో పర్యాటక ప్రాజెక్టులకు శంకుస్థాపన**
- **ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**జయభేరి, రాజమండ్రి :**

కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ తో కలిసి అఖండ గోదావరి ప్రాజెక్టుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసారు. రాష్ట్ర అభివృద్ధిలో పర్యాటక రంగం చాలా కీలకమని, ఈ రంగంలో యువతకు ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 4 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. శక్తివంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగవంతమవుతుందని, డబుల్ ఇంజన్ సర్కార్తో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. రూ.430 కోట్లతో ఈ రోజు రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నామని, త్వరలోనే రాష్ట్రాన్ని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలియచేశారు. గురువారం ఉదయం రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ కు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ గారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాజమహేంద్రవరం అంటే గుర్తొచ్చేది గోదావరి తీరం. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయి. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన ప్రాంతం. ఆదికవి నన్నయ్య, ప్రముఖ రచయిత ముళ్ళపూడి వెంకట రమణ నడయాడిన నేల. ఎందరో కళాకారులకు, సామాజికవేత్తలకు జీవితాన్ని ప్రసాదించిన నేల. ఈ నేల ప్రజలందరి ఆకలి తీరుస్తూ అన్నపూర్ణగా పేరు గాంచింది.

**సమగ్ర అభివృద్ధి సాధించేలా పని చేస్తాం**

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమిగా ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాకా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీజేపీ నాయకులు, మేము ముందుగా అనుకున్నది ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించేలా ముందుకు తీసుకెళ్లాలని అనుకున్నాం. ముఖ్యంగా పర్యటక రంగంలో ఇరత రాష్ట్రాలతో పోటీ పడేలా ప్రాజెక్టులను

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆపరేషన్ సిందూర్ మా హక్కు

వేదికపై లేవనెత్తింది. కానీ ఎవ్వూ అంతగా పట్టించుకోలేదు. ఇప్పుడు మరోసారి భారత్ ఈ సమస్యను SCO సమ్మిట్ జాయింట్ స్టేట్‌మెంట్‌లో చేర్చాలని సూచించినా అది సాధ్యం కాలేదు. దాంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ షాంఘై సమ్మిట్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై తీవ్రంగా స్పందించారు. పహల్గాం ఉగ్రదాడి, పాక్ ప్రేరేపిత టెర్రరిజాన్ని సైతం అందులో ప్రస్తావించాలని పట్టుపట్టారు. చివరికి ఆ జాయింట్ స్టేట్‌మెంట్‌లో ఆ విషయాలు లేని కారణంగా సంతకం చేసేది లేదంటూ పాక్‌తో పాటు చైనాకు భారత్ వైఖరి ఏంటో స్పష్టం చేశారు.

**ఉగ్రవాదంపై రాజ్‌నాథ్ సింగ్...**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చైనా వేదికగా పాకిస్తాన్‌పై విమర్శలు గుప్పించారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం చేసేవారు, ప్రోత్సహించే వారిని మనం బాధ్యులను చేయాలి. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో రెండు నాల్కల ధోరణిని పాటించకూడదు అన్నారు. షాంఘై సహకార సంస్థ సమావేశంలో రక్షణ మంత్రి ప్రసంగిస్తూ, కొన్ని దేశాలు ఇప్పటికీ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. ఆ దేశ సరిహద్దు దాటి ఇతర దేశాలపై దాడులకు ఉగ్రవాదాన్ని తమ సాధనంగా ఉపయోగిస్తున్నాయని దాయాది పాక్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రస్తావించారు. భారతదేశం ఉగ్రవాదాన్ని సహించదు. ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్లు రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా వివరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ నిర్వహించడం భారత్ హక్కు అంటూ కుండ బద్దలు కొట్టారు. అలాంటి వాటిని ఎస్సీఓ ఖండించాలి. శాంతి, ఉగ్రవాదం ఎప్పటికీ కలిసి ఉండలేవు. విధ్వంసాలకు కారణమయ్యే ఆయుధాలు ఉగ్రవాదుల చేతుల్లో ఉండకూడదు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు నిర్ణయాత్మకమైన చర్య అవసరం. దుష్టశక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా ఐక్యం కావాలి' అంటూ ఆయా సభ్య దేశాలకు రాజ్‌నాథ్ పిలుపునిచ్చారు.

## తస్మాత్ జాగ్రత్త

సిటిజన్లు, లింగమార్పిడి వ్యక్తుల సాధికారత శాఖ సంయుక్తంగా శిల్పకళా వేదిక ప్రాంగణంలో డ్రగ్స్ నియంత్రణపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "తెలంగాణలో ఒకనాడు ఉద్యమాలకు వేదికలైన కాలేజీలు, యూనివర్సిటీలు గంజాయి, మాదక ద్రవ్యాలకు వేదిక అయితే అది అందరికీ అవమానం. యువకులు డ్రగ్స్ బారిన పడి బలవుతున్నారు. డ్రగ్స్ నియంత్రించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి. పాఠశాల, కాలేజీల్లో ఎక్కడైనా సరే దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే తెలియజేయండి. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో విద్యార్థులను స్కూళ్లు, కాలేజీల్లో చేర్పిస్తుంటే, కేవలం చదువు చెబితే చాలన్నట్టు యాజమాన్యాలు, అధ్యాపకులు భావించడం సరికాదు. వాటిని నియంత్రించడంలో యాజమాన్యాలకు కూడా బాధ్యత ఉంటుంది. కాలేజీల్లో డ్రగ్స్ ఆనవాళ్లు దొరికితే ఇక నుంచి వాటి యాజమాన్యాలపైన కూడా కేసులు నమోదు చేయండి. యాజమాన్యాలు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థుల నడవడికను కూడా గమనించాల్సి ఉంటుంది. డ్రగ్స్ నియంత్రణపై పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలతో నార్కోటిక్స్ బ్యూరో ఒక సమావేశం నిర్వహించాలి.

140కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో 68 శాతం యువత ఉంది. ఐటీతో సహా అన్ని రంగాల్లో దేశం ముందుకు వెళుతుంటే దెబ్బతీయడానికి, దేశాన్ని నిర్వీర్యం చేయడానికి ఇలాంటి డ్రగ్స్ మహమ్మారితో యువతను బలిగొనే కుట్రలు జరుగుతున్నాయి. దేశ రక్షణలో ముందు వరుసలో నిలుచున్న పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో డ్రగ్స్ భారిన పడి యువత నిర్వీర్యమైపోతోంది. డ్రగ్స్‌తో ఎవరైనా తెలంగాణలో కాలు పెట్టాలంటే వందసార్లు ఆలోచించాలి. ఒక గడ్డి పరకైనా రాష్ట్రంలో అడుగుపెట్టినా వెన్ను విరుస్తాం. ఐటీ హబ్‌గా, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనమంతా విఫలమైనట్టే. యువతను సరైన దిశగా నడిపించాల్సిన అవసరం ఉంది. యువతను సరైన దిశలో నడిపించాలన్న ఉద్దేశంతోనే క్రీడా పాలసీని తెచ్చాం. నైపుణ్యాలను మెరుగుపరచడానికి స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. రేపటి రోజున ఎవరైనా క్రీడల్లో శిక్షణ తీసుకోవాలంటే తెలంగాణ వెళ్లాలన్న పరిస్థితి రావాలి. తెలంగాణను ఒక స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోని యూనివర్సిటీలతో ఒప్పందాలు చేసుకున్నాం. ప్రపంచంతో పోటీ పడే శక్తి, యుక్తి దేశంలో ఉంది. తెలంగాణలోని 1కోటి 50 లక్షల ఎకరాల్లో ఒక్క గంజాయి మొక్క మొలవొద్దు. ఒక్క గంజాయి మొక్క మొలిచినా ఈ Eagle (గద్ద) ఇట్టే పట్టేస్తుంది. ఈ గద్ద ఈరోజు నుంచే పనిచేస్తుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సినీనటులు రామ్ చరణ్, విజయ్ దేవేరకొండ, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్, ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, హోం సెక్రెటరీ రవి గుప్తా, DGP జితేందర్, తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యాతో పాటు అధికారులు, యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో సహా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ మాదక ద్రవ్యాల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞ చేశారు.

## డబుల్ ఇంజన్ సర్కార్తో రాష్ట్ర ప్రగతి

అభివృద్ధి చేయాలనుకున్నాం. అందులో భాగంగానే ఈ రోజు ఈ అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశాం. ప్రాజెక్టుకు రూపం తీసుకొచ్చిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి, వారి శాఖా అధికారులను, ఈ ప్రాజెక్టు మంజూరు కావడంలో తన పూర్తి సహాయ సహకారాన్ని అందించిన పార్లమెంట్ సభ్యురాలు పురంధేశ్వరి కి మనస్ఫూర్తిగా అభినందనలు.

**పర్యాటక కేంద్రాలకు పునరుజ్జీవం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. అలాగే గోదావరి, కృష్ణా, వంశధార వంటి నదీ తీరాలు ఉన్నాయి. మిగతా దేశాల్లో అయితే హోటళ్లు, రెస్టారెంట్లు వంటివి పెట్టి అభివృద్ధి చేస్తారు. మన దేశంలో మాత్రం నదులు మన జీవన విధానం, సంస్కృతిలో భాగం. అందుకే అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవును ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. హేవలాక్ వంతెనకు 127 ఏళ్ల చరిత్ర ఉంది. బ్రిడ్జ్ ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని దశాబ్ధాలుగా ఉన్న ఆకాంక్షను సాకారం చేస్తున్నాం. రాజహేంద్రవరం చరిత్ర, విశిష్టతలు, కళారంగాలు ఇలా వివిధ థీమ్ లతో అభివృద్ధి చేస్తున్నాము. వీటితో పాటు చుట్టుపక్క ప్రాంతాలను అభివృద్ధి చేసి 2035 నాటికి 35 లక్షల మంది పర్యాటకులను ఆకర్షించేలా అఖండ గోదావరి ప్రాజెక్ట్ ను తీర్చిదిద్దుతున్నాం" అన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి : కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్**

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ "అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ప్రధాన మంత్రి నాయకత్వంలో దేశంలో పర్యటక అభివృద్ధి ఎంతో వేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోంది. 127 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన హేవ్ లాక్ వంతెనను ఆదునీకరించడమే కాకుండా దానిని పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, రుడా ఛైర్మన్, టూరిజం శాఖ కార్యదర్శి అజయ్ జైన్, కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజుల ముందుగా పెన్షన్

ఈ విషయాన్ని స్వయంగా ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలుమార్లు ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ నెల నుంచి స్పౌజ్ పింఛన్లను మంజూరు చేసింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వీరికి ప్రతినెల రూ.4000 పెన్షన్ ఇవ్వాలని కూటమి సర్కారు నిర్ణయం తీసుకుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాది అవుతున్న సందర్భంగా కొత్తగా 71 వేల 380 మందికి కొత్తగా స్పౌజ్ కేటగిరిలో పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే, ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆసరాగా నిలిచేందుకు అతడి భార్యకు ఆ తర్వాత నెల నుంచి స్పౌజ్ పింఛన్ అమలు చేస్తోంది. ప్రజా ధనం వృథా అవుతుందని భావించిన కూటమి ప్రభుత్వం రేషన్ సరుకులు తీసుకెళ్లే వాహనాలను ఇతర ప్రభుత్వ పనులకు వినియోగించేలా చూస్తామన్నారు. అయితే వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇంటి వద్దకే సరుకులు డెలివరీ చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ వివరాలు..**

రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంపు. ఏప్రిల్ 2024 నుంచి అమలు. దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంపు. పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15 వేలు పింఛన్. కిడ్నీ తలసీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.10 వేలు పింఛన్.

# ప్రమాదంలో భారతదేశం...!?

## టెర్రరిజం కంటే భయంకరమైన దాడి మన దేశం పై జరుగుతోంది

**ఇదే విషయంపై "జయభేరి" సగర్వంగా అందిస్తున్న ధారావాహిక కార్యక్రమం సీనియర్ జర్నలిస్టు కలం నుండి జాలువారిన అక్షర సిర.. "కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్" రాజకీయ సమగ్ర విశ్లేషణ..**

✍ **జయభేరి, హైదరాబాద్, జూన్ 26:**

**ఇది నిజం.. ప్రమాదంలో మన భారతదేశం పడిపోతుంది అంటే ఎంతమంది ఆలోచిస్తారో తెలియదు కానీ, ముమ్మాటికి భారతదేశం నార్కో టెర్రరిజం పేరుతో పూర్తిగా దేశం ప్రమాదంలో పడిపోవాల్సి వస్తుంది. నిజానికి భారతదేశం యువత ఎక్కువగా నిండి ఉన్న సంపన్న దేశం. ఈ దేశాన్ని ఎదిరించడానికి శత్రు దేశాలు ఎంత ప్రయత్నించినా శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన భారతదేశం అగ్రగామిగా నిలుస్తూ ప్రపంచ దేశాల్లో సర్వసత్తాక శక్తి దేశంగా రెండవ స్థానంలో దూసుకుపోతోంది. ఈ విషయం మింగుడు పడని శత్రుదేశాలు బంగ్లాదేశ్ పాకిస్తాన్, చైనా మిగతా అనుబంధ దేశాలు పూర్తిగా భారతదేశాన్ని సమూలంగా నాశనం చేయడానికి వాళ్ళ దగ్గర ఉన్న శక్తి సామర్థ్యాలు సరిపోక కుటిల పండగలు పన్నుతున్నారు. ఈ దేశంలోని యువత ఎంతో శక్తివంతమైన దేశంగా ప్రపంచ దేశాల్లో విద్య సాంకేతిక రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్న సంగతి శత్రుదేశాలకు మింగుడు పడడం లేదు. ఎలాగైనా భారతదేశాన్ని సర్వనాశనం చేయాలి అంటే ఒకే ఒక్క దారి అని ఆలోచించి యువతపై మత్తు మహమ్మారిని ఎరగా ఉపయోగిస్తుంది.. ఇవేవీ పట్టించుకోని మన దేశ యువత 50% గంజాయి డ్రగ్స్ మహమ్మారి భారిన పడి తమ జీవితాలను 14 నుంచి 20 సంవత్సరాలు లోపే యువత మరణ శాసనాన్ని తామే రాసుకుంటున్నారు....**



ఇక అసలు విషయాల్లోకొస్తే శత్రు దేశమైన పాకిస్తాన్ బంగ్లాదేశ్ చైనా ఇలాంటి దేశాలు భారతదేశాన్ని శాశ్వతంగా నాశనం చేయడానికి ముఖ్యంగా యూత్ ను టార్గెట్ చేస్తూ స్కూలుకు వెళ్లే పిల్లలని దృష్టిలో పెట్టుకొని ఆయా పాఠశాలల ముందు కాలేజీల ముందు యూనివర్సిటీల ముందు కిరాణా షాపులు చాక్లెట్లు సిగరెట్లు ఇలా నిత్యం యువత ఉపయోగించే తిను బండారాలపై డ్రగ్స్ ను ఉపయోగిస్తూ వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ముమ్మాటికి ఇది క్షమించరాని నేరం. ఎందుకంటే మనదేశంలో ఉన్న వాళ్లే శత్రుదేశాలకు కాసులకు ఆశపడి సాయం చేస్తుంటే మనవాళ్లే నాశనం అవుతుంటే కాసులు లెక్కపెట్టుకునే దుర్మార్గమైన వ్యాపారం భారత దేశంలో జోరుగా సాగుతోంది. నాకు టెర్రరిజం పంజా విప్పుతూ యువతను ముఖ్యంగా 14 నుంచి 20 ఏళ్ల మధ్య వయసులో ఉన్న యువతను డ్రగ్స్ మహమ్మారి పేరిట బానిసలుగా చేస్తూ వారిని మన దేశం మీదే ఉసిగొలుపుతోంది. మొన్నటికి మొన్న ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టి మనం దాదాపు కాశ్మీర్లో మన పిల్లలని ఎక్కువగా పాకిస్తాన్ వాడుకోవడం మనం చూసాం.. స్థానికంగా ఉండే వాళ్లను టార్గెట్ చేస్తూ వారికి మద్యం మగువ గంజాయి ఇలాంటి ఎన్నో ఆశలు చూపి వారిని మన దేశం మీదనే దాడి చేసేలా ప్రేరేపిస్తున్నాయి... ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్ సంకల్ప్ పేరుతో నార్కో టెర్రరిజం పై వినూత్నంగా వివిధ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు... ఐఏఎస్ ఐపీఎస్ ఉన్నతాధికారులు కూడా దీనిపై నిర్విరామ కృషిని జరుపుతున్నారు... యువతను టార్గెట్ చేసుకొని చాక్లెట్ల పై సిగరెట్లపై మోజు పెరిగేలా వాటిల్లో గంజాయిని నింపి డ్రగ్స్ ను అందులో వేసి అవకాశవాదంగా తమ వైపు తిప్పుకుంటున్నారు.

**ఈ సందర్భంగా ఒక చిన్న కథ మీతో పంచుకోవాలని అనుకుంటున్నా.... ఒక అడవిలో వృద్ధ చెట్లు, యవ్వనం మీద ఉన్న చెట్లు ఉన్నాయి. ఒకానొక సాయంకాలం చల్లగాలి వేస్తూ ఉన్నప్పుడు యవ్వనం మీద ఉన్న చెట్లు ఎంతో సంతోషంతో కిందికి వంగుతూ లేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాయి.. విచ్చలవిడి ఆనందాన్ని చేస్తూ భోగిసలాడుతున్న యవ్వనం గల చెట్లను చూస్తూ వృద్ధాప్యంలో ఉన్న చెట్లు కంగారుపడుతూ ఒసేయ్ అలా ఊగకండే విరిగిపోతారు పడిపోతారు అని ప్రాదేపడింది.. దానికి యవ్వనం మీద ఉన్న చెట్లు ఒసేయ్ ముసలిదాన నీకు వయసు అయిపోయింది మాకు వయసు ఉంది మేం ఇలాగే చేస్తాము మాకు ఇదే సంతోషం అంటూ మరింతగా రెచ్చిపోయాయి యవ్వనం మీద ఉన్న చెట్లు... చేసేది ఏం లేక మౌనంగా చూస్తూ ఉండిపోయారు వృద్ధాప్యంలో ఉన్న చెట్లు... ఒకానొక రోజున ఎందుకో తెలియదు యవ్వనం మీద ఉన్న చెట్లు గడగడ వణుకుతూ చెమటలు పడుతున్నాయి.. అది చూసి వృద్ధాప్యంలో ఉన్న చెట్లకు అర్థం కాలేదు. ఆసక్తితో అడుగుతూ ఇవ్వడం చెట్ల వైపు చూస్తూ ఎందుకు మీరు అలా వనిగిపోతున్నారు కారణం ఏంటి అని నిలదీశాయి... ప్రాణం భయంతో వనికి పోతున్న యవ్వనం మీద ఉన్న చెట్లు.. అడవిలోకి గొడ్డలి పట్టుకుని ఒక వ్యక్తి అలా నడుచుకుంటూ వస్తున్నాడు.. నీకు కనిపిస్తున్నాయా అంటూ కంగారుపడుతూ యవ్వనం మీద ఉన్న చెట్లు పలికాయి... అందుకు పక్కన నవ్విన వృద్ధాప్యంలో ఉన్న చెట్లు అందుకేనే యవ్వనం మీద ఉన్నప్పుడు ఎగిరి ఎగిరి పడొద్దు అని మేము చెబుతుండేది... గొడ్డలి పట్టుకొని వచ్చేవాడి గొడ్డలి తలలో మన వాడే అందులో దూరి ఉన్నాడు.. అది గమనించారా అని....**

ఇందులో మనం తెలుసుకోవలసింది ఏమిటంటే యవ్వనం మీద ఉన్న చెట్ల మాదిరిగా ఈరోజు 14 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల్లోని యువతి యువకులు డ్రగ్స్ బారిన పడుతూ మత్తు మహమ్మారి వలలో చిక్కి శల్యమైపోతున్నారు. అదేవిధంగా యువతలో ఐక్యత లేకపోవడం వల్ల మనలో యువత కొంతమంది పాకిస్థాన్కు గూడచారులుగా పనిచేస్తూ మన దేశం నాశనాన్ని కోరుకుంటున్నారు. ఇది అందరినీ అనాలని కాదు కొందరిని ఉద్దేశించి మాత్రమే నా విశ్లేషణ చేస్తున్నాను.

నార్కో టెర్రరిజం ఇది భయంకరమైన శత్రుదాడి. దీనిని భారతదేశం యువత అంతా కలిసి ఎదుర్కొంటేనే ఇది మన దేశం నుండి పారిపోయే అవకాశం ఉంటుంది. నిజానికి మన దేశం కుటుంబ వ్యవస్థ వివాహ వ్యవస్థ బలంగా ఉంది. కాబట్టి వివాహ వ్యవస్థలో కుటుంబం కుటుంబంలోని వ్యక్తులను ఎప్పటికప్పుడు పసిగడుతూ వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కుటుంబం పెద్దలదే అయి ఉంటుంది. అంతేకానీ సమాజం ఏమైపోతే నాకేంటి నా కుటుంబం బాగుంది నా పిల్లలు బాగున్నారు అని అనుకుంటూ స్వార్థపూరితమైన ఆలోచనలతో జీవితాన్ని గడపొద్దు. ఇవాళ ఆపద నీకు రాకపోయినా నీ పక్క వాడికి ఆపద వచ్చింది అంటే కచ్చితంగా రేపు నీకు వస్తుందని అర్థం. ఇప్పుడు దేశం పెను ప్రమాదంలో మునగ పోతుంది.. నార్కో



✍ **కడారి శ్రీనివాస్**
**సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),**
**తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు**

టెర్రరిజం పై మనమంతా ముఖ్యంగా విద్యార్థులు మేధావులు సామాజిక మాధ్యమాల్లో సెలబ్రిటీలు గా ఉన్న ప్రతి ఒక్కరు డ్రగ్సు పై అవేర్నెస్ కార్యక్రమాలు విస్తృతంగా చేయాలి. అంతేకాకుండా డ్రగ్స్ తీసుకోవడం వల్ల తమ జీవితాలు పాడైపోవడమే కాకుండా కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై పోతుందని అలాగే సమాజంలో ఒక చీడపురుగుల తయారవుతామని తెలిసేలా కుటుంబంలోని పెద్దలు స్నేహితులు బంధువులు రక్తసంబంధీకులు ఎక్కువగా శ్రమ పడాల్సి వస్తుంది... ఇక కొంతమంది ఉన్నత కుటుంబాల్లో పిల్లవాడికి ఎక్కువ ప్రేమను పంచుతూ ప్రేమతోనే చంపేస్తూ ఉంటారు... ఎందుకు భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు మంచి ఉదాహరణ ఈ సమాజానికి తెలియజేశాడు... ఒక భాను విసిరిన తర్వాత అర్జునున్ని వెళ్లి ఆ భాను తీసుకురాపో అక్కడ ఏం జరిగిందో చూడు అని శ్రీకృష్ణుడు పంపినప్పుడు... ఆ బాణం పడిన చోట ఒక ఆవు దూడను ప్రేమతో నాకుతూ రక్తాలు కారేలా నాకుతూనే ఉండడానికి గమనించి అర్జునుడు ఆశ్చర్యపోయాడు. వెంటనే శ్రీకృష్ణుని చేరుకొని దేవా అక్కడ జరుగుతున్నది ఏంటి తల్లి తన బిడ్డను ప్రేమతో నాకుతూ ఉన్నప్పుడు రక్తాలు కారుతూ ఉన్నాయి ఎందుకు అని అడిగాడు... అప్పుడు శ్రీకృష్ణుడు జ్ఞాన బోధను ఈ సమాజానికి అందిస్తూ కలియుగంలో తమ పిల్లల్ని తామే తల్లిదండ్రులు ప్రేమతో చంపుకుంటారు అనే నగ్న సత్యాన్ని బోధిస్తాడు..

ఇక్కడ శ్రీకృష్ణుడు చెప్పాడా అర్జునుడు వెళ్ళాడా అని గుడ్డు మీద ఈకలు పీకకుండా.. భగవద్గీతలో ఆదిదేవుడు ప్రపంచానికి జ్ఞాన బోధన చేస్తున్నప్పుడు విషయం ఏంటో అందులో సారాంశం ఏంటో మనం అర్థం చేసుకోవాలి... ఈరోజు కూడా ఉన్నత కుటుంబాల్లో ఉన్న తల్లిదండ్రులు ప్రేమతో తమ పిల్లలకు కావలసినంత సంపాదించి వారిని పూర్తిగా అసమర్థులుగా తయారు చేస్తున్నారు. అంతేనా అనుకుంటే పొరపాటే... వారి అలవాట్లు ఆహార నియమాలు పద్ధతులు పూర్తిగా భిన్నంగా ఉంటాయి... రాత్రులు పబ్బుల్లోకి వెళ్లడం ఉదయం రెండు మూడు గంటల వరకు రాకుండా అక్కడే ఎంజాయ్ పేరుతో ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటూ తెల్లవారుజామున ఇంటికి చేరుకోవడం... నిద్ర సరిగా ఉండకపోవడం మరునాడు మధ్యాహ్నం వరకు ఏసీ గదుల్లో సేద తీరుతుండడం ఇలా వారి ఆహారపు వ్యక్తిగత అలవాట్లు చెడుతనానికి దగ్గరగా ప్రయాణిస్తూ ఉంటాయి. కేవలం ఇది ఉన్నత కుటుంబాల్లో ఉన్న తల్లిదండ్రులు అధికమైన ప్రేమను చూపించి మరీ చంపేస్తుంటారు... ఇలా నార్కో టెర్రరిజం యువతను పట్టిపీడిస్తున్న ఈ నేపథ్యంలో ఒక్క పోలీసు శాఖనే కాకుండా ప్రతి కుటుంబంలోని వ్యక్తి ఒక సైనికుడుగా మారాలి.. విద్యాసంస్థల్లో, కాలేజీల్లో యూనివర్సిటీలలో... ఇలా ఎక్కువ విద్యార్థులు ఎక్కడెక్కడ ఉంటారు అక్కడ పటిష్టమైన భద్రత కట్టుబాట్లు చట్టపరంగా చర్యలు ప్రభుత్వం తీసుకోవాలి.. విద్యార్థులు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో తిను బండారాలు గాని సిగరెట్లు అమ్మకాలుగాని మద్యం దుకాణాలు గానీ ఉండకుండా చూసుకునేలా కఠినమైన చర్యలు తీసుకోవాలి... అలాగే విద్యాసంస్థలు నడిపే ప్రైవేటు వ్యక్తులు కట్టుదిట్టమైన నియమ నిబంధనలను పాటించాలి... ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నార్కో టెర్రరిజాన్ని పూర్తిగా అణిచివేసేలా ఎన్నో ప్రసార మాధ్యమాల ద్వారా అనేకమైన ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. దీనికి ఉన్నతాధికారులు ఐఏఎస్ ఐపీఎస్ లు తమ వంతు ప్రయత్నం గా వినూత్నమైన పద్ధతులతో యువతి యువకులను హెచ్చరించేలా కార్యక్రమాలు జరుపుతున్నారు...

ఆయా స్థానిక పోలీస్ స్టేషన్లోని పోలీసు సిబ్బంది కూడా నార్కో టెర్రరిజం పై డ్రగ్స్ మద్యం అమ్మకాలపై కఠినమైన చర్యలు తీసుకుంటూనే ఉన్నారు... ఇవన్నీ ఒక వైపు ఉంటే ఇంకోవైపు మన భారతదేశం కుటుంబ వ్యవస్థతో ముడిపడి ఉంది కాబట్టి కుటుంబంలోని వ్యక్తులే ప్రధానంగా తమ పిల్లల ప్రవర్తనను మాట తీరును వ్యక్తిగత జీవితాన్ని గమనిస్తూ వారిని కట్టడి చేయాల్సి ఉంటుంది..

అదే గనక జరగకపోతే భారతదేశం కచ్చితంగా శత్రుదేశాల వలలో చిక్కి మన దేశ సంపద అయిన యువత కనుమరుగై పోవాల్సిందే... అందుకే జాగో మిత్రమా జాగో... దేశమంటే మట్టి కాదు ఈ దేశమంటే మనుషులు అన్న గురజాడ అక్షరం సాక్షిగా మత్తు గంజాయి ఇవి మన శరీరాన్నే కాదు మన కుటుంబ వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి.... శత్రు దేశాల కుటిల పన్నాగాలకు బలి కాకుండా మన దేశంలోని యువత ఆలోచిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.. టెర్రరిజాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రతి ఒక్కరికి పాదాభివందనం చేస్తున్నాను....

## స్పేస్ స్టేషన్‌లో అడుగు పెట్టిన శుభాంశు శుక్లా

మధ్యాహ్నం 12:01 గంటలకు, ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ ఫాల్కన్9 రాకెట్ ద్వారా ప్రయోగం జరిగింది. శుభాంశు శుక్లా ఈ మిషన్‌కు పైలట్‌గా వ్యవహరించారు. పెగ్గీ విట్సన్ (అమెరికా, నాసా మాజీ వ్యోమగామి) ,స్లావోస్జ్ ఉజ్నాన్స్కివిస్నీవ్స్కి (పోలాండ్), టిబోర్ కాపు (హంగేరీ) ఇతర సభ్యులు. గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్ బ్యాకప్ కెప్టెన్ గా ఉన్నారు. వ్యోమనౌక జూన్ 26, 2025 సాయంత్రం 4:30 గంటలకు ISSతో అనుసంధానమైంది. 14 రోజుల పాటు ఈ నలుగురు ISSలో శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తారు. సాంకేతిక సమస్యలు ఫాల్కన్9లో ద్రవ ఆక్సిజన్ లీక్, రష్యన్ జ్వెజ్డా మాడ్యూల్‌లో పీడన సమస్య, వాతావరణ కారణాల వల్ల ఈ మిషన్ ఏడు సార్లు వాయిదా పడింది. మొదట మే 29, 2025న జరగాల్సిన ప్రయోగం జూన్ 25, 2025న విజయవంతంగా జరిగింది.


శుభాంశు శుక్లా ఏడు పరిశోధన ప్రయోగాలను నిర్వహిస్తారు. దీర్ఘకాల అంతరిక్ష యాత్రలకు సంబంధించిన పోషకాహారం, జీవనాధార వ్యవస్థలపై అధ్యయనాలు. భారరహిత స్థితి (మైక్రోగ్రావిటీ) వల్ల ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని పరిశోధించే ప్రయోగాలు ఇదులో ఉటాయి.

మైక్రోగ్రావిటీలో మొక్కల పెరుగుదలపై అధ్యయనం కూడా ఇందులో ఉంది. మొత్తం 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను సిబ్బంది నిర్వహించారు. శుభాంశు శుక్లా వాయేజర్ టార్డిగ్రేడ్స్ (సూక్ష్మజీవులు, కఠినమైన పరిస్థితుల్లో జీవించగలవి)ను అంతరిక్షంలోకి తీసుకెళ్లి, వాటిపై పరిశోధనలు చేస్తున్నారు. శుభాంశు శుక్లా లక్నోలోని సిటీ మాంటిస్సోరి స్కూల్‌లో పాఠశాల విద్య, 2005లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ నుండి బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. భారత వైమానిక దళంలో ఫైటర్ పైలట్‌గా 2006లో చేరారు, సుమారు 2,000 గంటల ఫ్లైట్ అనుభవంతో టెస్ట్ పైలట్‌గా పనిచేశారు 2019లో ఇస్రో యొక్క ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ (IAM) ద్వారా వ్యోమగామిగా ఎంపిక, 2020లో రష్యాలోని యూరి గగారిన్ కాస్మోనాట్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రాథమిక శిక్షణ, హ్యూస్టన్‌లోని నాసా జాన్సన్ స్పేస్ సెంటర్‌లో అధునాతన శిక్షణ పొందారు. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష పరిశోధనలో కీలకమైన మైలురాయి, ఇస్రో-నాసా సహకారాన్ని బలోపేతం చేసింది.

# అమ్మకానికి భార్య, భర్తల రోమాన్స్

■ దంపతుల బూత్ బిజినెస్

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 26:



హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఇద్దరు దంపతులు వెర్రి చేష్టలకు పాల్పడ్డారు. తమ ఇంటి టెర్రస్‌ను అడ్డాగా చేసుకొని తమ ప్రైవేట్ వీడియోలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ విషయం ఆ నోట ఈ నోట తెలిసి పోలీసుల వరకు వెళ్లింది. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి దంపతులు ఉంటున్న ఇంటిని రైడ్ చేశారు. వీడియోలు చిత్రీకరిస్తున్న కెమెరాతో పాటు సామాగ్రిని స్వాధీనం చేసుకుని అంబర్‌పేట పోలీసులకు ఇద్దరినీ అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అతను గతంలో రియల్ ఎస్టేట్ బ్రోకర్‌గా పనిచేసేవాడు. ఇప్పుడు అందులో పెద్దగా డబ్బులు రాకపోవడంతో ఈ పాడు వ్యవహారానికి తెరలేపాడు. నాలుగు నెలల నుంచి తన భార్యతో గడుపుతున్న ప్రైవేట్ వీడియోలను కెమెరాలో చిత్రీకరించి వాటిని ఆన్లైన్లో వీక్షించే వినియోగదారులకు పేమెంట్ చెల్లిస్తేనే చూసే విధంగా వ్యాపారం మొదలుటపెట్టాడు. ఇన్‌స్ట్రాగ్రామ్ పేజీలో లైవ్ స్ట్రీమింగ్‌ని సైతం ఏర్పాటు చేశారు. క్యాబ్ డ్రైవర్ కు డ్రైవింగ్ చేసి చిరాకేసిందేమో కానీ.. చివరికి ఈ పని ప్రారంభించాడు.

ఇదొక్కటే కాదు.. వారి శృంగార వీడియోలను అమ్మడం.. శృంగార చాట్ సౌకర్యాలను కూడా అందిస్తున్నారు. నాలుగు నెలలుగా వీరి బిజినెస్ పెరిగిపోయింది. లింక్ రెండు వేలకు చొప్పున అమ్ముతున్నారు. ఇలాంటి లింకుల్ని కొనుగోలు చేసి చూసేవారు ఎక్కువైపోయారు. ఆ నోటా ఈ నోటా పడి పోలీసులకు చేరింది. చివరికి పోలీసులు రెయిడ్ చేశారు. పట్టుకున్నారు. కానీ అదేమంత పెద్ద నేరం కాదు. రేపు బయటకు వచ్చి మళ్లీ అదే చేసుకుంటారు. ఈ జంట బరితెగింపు సమాజాన్ని ఆశ్చర్య పరుస్తోంది. నిజానికి ఇలాంటి లైవ్ సర్వీసుల్ అందించే యాప్స్ ఉంటాయి. వాటి సంగతి ఈ జంటకు తెలియదేమో అని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. మారుతున్న సమాజంలో.. డబ్బు సంపాదన కోసం ఎలాంటి పనులు అయినా చేయడానికి కొంత మంది సిద్ధపడుతున్నారని ఇలాంటి వారిని పట్టుకున్నప్పుడు అందరూ భావిస్తున్నారు. ఇంటర్నెట్ లో యూట్యూబ్ వీడియోలు పెట్టి డబ్బులు సంపాదించేవారు వారు ఉంటారు.

విదేశాల్లో ఇలా జంటలు లేదా మహిళలు.. తమ ప్రైవేటు వ్యవహారాలను.. బెడ్ రూం పనుల్ని ప్రైవేటుగా అమ్మకానికి పెట్టి వ్యాపారం చేస్తూంటారు. మన దేశంలో అలాంటి సంస్కృతి లేదు. కానీ ఇటీవలి కాలంలో ఇలాంటి వారు పెరిగిపోతున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ ఇతర దేశాల్లోని వెబ్ సైట్లతో ఒప్పందాలు చేసుకుని ఇలాంటి శృంగార వీడియోలు తీసేందుకు స్టూడియోలు కూడా ఏర్పాటు చేస్తున్న ఘటనలు తరచు వెలుగులోకి వస్తున్నాయి. కొద్ది రోజుల కిందట అనంతపురం జిల్లాలోనూ పోలీసులు ఓ ముఠాను పట్టుకున్నారు. ఇప్పుడీ జంట స్వతంత్రంగా తమ వ్యాపారాన్ని ఇలా చేస్తూ దొరికిపోయారు. అయితే వారిపై ఐటీ చట్టం ప్రకారం మాత్రమే కేసులు పెట్టగలరని న్యాయనిపుణులు చెబుతున్నారు. తమ వీడియోలను లైవ్ స్ట్రీమింగ్ చూడాలి అనుకునేవారు 2000 రూపాయలు చెల్లించాల్సిందిగా నిబంధన పెట్టి నాలుగు నెలలుగా ప్రతిరోజు ఈ తరహా వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. అయితే ఇది సాధారణ వీక్షకులు చూసేందుకు వీలు లేకుండా కేవలం ఎవరైతే డబ్బులు చెల్లిస్తారో వారు మాత్రమే ఈ వీడియోలను చూసే విధంగా ఏర్పాటు చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కొడుకు బీటెక్ చదువుతుండగా.. కుమార్తె ఇంటర్ చదువుతున్నట్లు తెలిపారు. అయితే తమ తల్లిదండ్రులు చేస్తున్న ఈ బాగోతం పిల్లలకు తెలియదు అని పోలీసులు చెబుతున్నారు. వీరు చేస్తున్న వీడియోల బాగోతం స్థానిక వ్యక్తుల ద్వారా టాస్క్ ఫోర్స్ వారికి తెలియడంతో...రంగంలోకి దిగి నిందితులను అదుపులోకి తీసుకుని అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు.



## అభివృద్దే లక్ష్యంగా..

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ నియోజకవర్గం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1. హెచ్ ఎం డి ఎ రోడ్డు పనులకు 24 కోట్లు (అంబేద్కర్ విగ్రహం నుండి చిలుక నగర్ వరకు 12 కోట్లు) బంగారు మైసమ్మ దేవాలయం నుండి చెంగిచర్ల ఓల్డ్ విలేజ్ వరకు. 2. హెచ్.ఎం డి.ఎ నుండి రాచెరువు అభివృధి పనుల కొరకు 5 కోట్లు. 3. హెచ్.ఎం డి.ఎ పార్క్ అభివృద్ధి కొరకు వీరా రెడ్డి నగర్ కాలనీ, లక్ష్మి నగర్ కాలనీ, చెంగిచర్ల ఓల్డ్ విలేజ్ 2.5 కోట్లు. 4. సి డి ఎం ఎ నుండి 3.45 కోట్లు కట్టమైసమ్మ నుండి సుద్ద కుంట వరకు పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయిన సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు, కాంటెస్ట్ కార్పొరేటర్లు, కాలనీ అధ్యక్షులు, కాలనీ వాసులు, ప్రభుత్వం నుండి నిధుల సమీకరణలో ముఖ్య పాత్ర వహించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక ర్యాలీ




✍ జయభేరి, ములుగు జిల్లా :

ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని, తంగేడు మైదానం వద్ద ర్యాలీని జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ర్యాలీ డి ఎల్ ఆర్ గార్డెన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఎస్ పి షబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు ఎస్ పి సదానందం, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, సంబంధిత అధికారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన



✍ జయభేరి, ఎల్బీనగర్ :


వనస్థలిపురం డివిజన్ వనస్థలి హిల్స్ కాలనీలో సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, కొత్తగా శాంక్షన్ అయినా రోడ్డు 80.లక్షల రూపాయల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు సభ్యులు ఈ ఈ కార్తీక్ సార్, విఘ్నేశ్వరి, వనస్థలిపురం సీఐ మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు, పాశం అశోక్ గౌడ్, కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్స్ కవిత, నరేష్, సామ మహేష్, జగదీష్, స్వర్ణ మాధవి, భాను, క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరేందర్ రెడ్డి, కృష్ణయ్య, సాయి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

## డివిజన్ కు నిధులు మంజూరు




✍ జయభేరి, ఎల్బీనగర్ :

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో హస్తినాపురం డివిజన్ కు సంబంధించి 5 కోట్ల 57 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా హస్తినాపురం కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. టీకేఆర్ రోడ్ నుండి వయా గ్రీన్ ల్యాండ్స్ కాలనీ వందన పూరి సాగర్ ఎంక్లేవ్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు(అలేఖ్య టవర్స్ ముందు వరకు) వరకు రోడ్డు నిర్మాణానికి హస్తినాపురం సౌత్ కాలనీలో ఫుట్ పాత్ నిర్మాణానికి షిరిడి సాయి నగర్ జెడ్పి రోడ్ నుండి హస్తినాపురం సెంట్రల్ సిగ్నల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసిందని కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ తెలిపారు. ప్రతి కాలనీ అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాబోయే ఆరు మాసాలలో డివిజన్ పూర్తిస్థాయి అభివృద్ధి జరిగే విధంగా టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆశీస్సులతో ప్రతి పనికి నిధులు మంజూరయ్యేలా చేస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలుపడం జరిగింది.



# రాష్ట్ర ఖజానా .. కేసీఆర్ కుటుంబం సంకనాకించింది

■ కేసీఆర్ రైతు బంధు ఐదు నెలలు పాటు వేస్తే.
■ రైతులకు రైతు భరోసా 9 రోజుల్లో ..9 వేల కోట్లు వేయడం జరిగింది.
■ ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్ పీకింది ఏందీ..?
■ సీఎం రేవంత్ రెడ్డి గుడ్..జగ్గ రెడ్డి

✍ జయభేరి, హైదరాబాద్ జూన్ 26:

రాష్ట్ర ఖజానా .. కేసీఆర్ కుటుంబం సంకనాకించిందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగగా రెడ్డి అన్నారు. కేసీఆర్ రైతు బంధు ఐదు నెలలు పాటు వేస్తే. రైతులకు రైతు భరోసా 9 రోజుల్లో ..9 వేల కోట్లు వేయడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి ఇస్ గుడ్..అని జగ్గ రెడ్డి కితాబు ఇచ్చారు..మా సీఎం రేవంత్...డిప్యూటీ సీఎం భట్టిలు 9 రోజుల్లోనే రైతు భరోసా వేశారు కేసీఆర్ పాలనకు... కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడా ఇదేకరువులో ఉండి కూడా కష్టపడి రైతుల ఖాతాలోకి 9 వేల కోట్లు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తున్నారన్నారు. కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని నాకు పోలీసులు అప్పుడే చెప్పారు.. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్ పీకింది ఏందీ..? అని జగ్గ రెడ్డి ప్రశ్నించారు.

# కాలనీలో నూటికి నూరు శాతం పూర్తయిన అభివృద్ధి పనులు

■ GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

✍ జయభేరి, హయత్ నగర్ :



మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతం ఆదిత్య నగర్ కాలనీలో ప్రజలు కడుతున్న టాక్స్ లతో వస్తున్న నిధులను సుమారు రూ. 22.00 లక్షల వ్యయంతో నూతన సీ.సీ రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు సంవత్సర కాలం నుండి టెండర్ అయ్యాక పెండింగ్ లో ఉన్న పనులు ఒక్కొక్కటిగా ప్రారంభించుకుంటున్నామని అదేవిధంగా టెండర్ పూర్తయి నిధులు మంజూరు కాకపోవడంతో ప్రత్యేకంగా మా జోనల్ కమిషనర్ గారి కృషితో మళ్లీ నిధులు మంజూరు చేయించుకొని ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న విధంగా ఆదిత్య నగర్ కాలనీలో నూటికి నూరు శాతం అభివృద్ధి చేసుకున్నందుకు, దానికి కాలనీ వాళ్లు కూడా సహకరించినందుకు ఎంతో సంతోషదాయకంగా ఉందని అన్నారు. సి.సి రోడ్డును తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేసుకుంటూ అధికారులకు సరైన లెవెల్స్ పాటించి రోడ్డు నిర్మించాలని మరియు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును నిర్మించాలని గుత్తేందారులుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు పి.కృష్ణ, పి.రాజేందర్ ప్రసాద్, మురలీధర్ రెడ్డి, బికపతి, రామ కృష్ణ, చంద్ర శేఖర్, వెంకటేష్, R.బలరామ్, డి.శంకర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార దిశగా ముందుకు

■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, కాప్రా :



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని నరసింహనగర్ కాలనీలో షణ్ముఖ రెసిడెన్సి దగ్గర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలకు సంబంధించి సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మంచినీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు గాని ఇతరత్రా మౌలిక సదుపాయాల విషయమై ఎలాంటి అవసరమైన ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గం ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని.. ఉప్పల్ అభివృద్ధి విషయంలో తన పూర్తి సహకారం, కృషీ సాయశక్తుల ఉంటుందని తెలిపారు. నరసింహనగర్ కాలనీలో సమస్య ఈ నిర్మాణంతో తీరబోతుందని తెలిపారు. అలాగే స్థానిక ప్రజల రోజువారి కార్యక్రమాలకు ఇబ్బందులు కలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ నిర్మాణ పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, రంగు ప్రసాద్, వెంకటేష్ , సంజయ్, ఐలవేని రాజు, శ్యామ్, విజయ్, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఆంగ్ల మధ్యమ పుస్తకాలు అందజేత

**జయభేరి, మర్కుక్, జూన్ 27 :**

అంగడికిష్టాపూర్ పాఠశాలకు,తల్లిదండ్రుల భాగస్వామ్యం, దాతల సహకారం మరువలేనిదని మర్కుక్ ఎంఈవో వెంకట రాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆంగ్ల మాధ్యమ పుస్తకాలు, వర్క్ షీట్లులను పాఠశాల ప్రధానోపాధ్యాయు వై.బాలకిషన్ ,మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ తోకలసి అందజేశారు.

## విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక చేయూత



**జయభేరి, గజ్వేల్, జూన్ 26 :**

సిద్ధిపేట జిల్లా చిన్న కిష్టాపూర్ గ్రామానికి చెందిన పంగ సత్తయ్య ఇటీవల ఆకస్మికంగా మృతి చెందాడు. అతని కుటుంబానికి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మానవతా దృక్పథంతో రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండి అశోక్, ఉపాధ్యాయులు వెంకటేశం, సుధారాణి,రేఖ, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దేమర్రి లో బోనాల వేడుకల ఏర్పాట్ల కోసం వినతి



**జయభేరి, శామీర్ పేట్, జూన్ 27 :**

ఆషాఢ మాసం సందర్భంగా మేడ్చల్ జిల్లా ఉద్దెమర్రిలో బోనాల పండగ ఏర్పాట్లకు కనీస మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ మూడుచింతలపల్లి మున్సిపాలిటి ప్రత్యేకాధికారి శ్రీపాద రామేశ్వర్ రావుకు మాజీ సర్పంచ్ దోసకాయలు వెంకటేష్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దెమర్రి వార్డు కార్యాలయంలో వచ్చే నెల 13న బోనాల జాతర వేడుకలు నిర్వహిస్తున్నట్లు, ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు, రోడ్డు వసతి కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా జాతర సందర్భంగా పలు ఆలయాల వద్ద పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రత్యేకాధికారిని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, శోభారాణి, మోహన్ సింగ్,గ్రామ మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా,ప్రవీణ్ యాదవ్, ఏటవాలి లక్ష్మయ్య,తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తాం



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 26 :**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తాసిల్దార్ దేశ నాయక్ అన్నారు . తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేసినట్లు గురువారం 123 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 82 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, రానివారు అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రఘు రామారావు, పంచాయతీ కార్యదర్శులు బైండ్ల మధు, శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, కారోబర్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రూ. 200 కోట్లతో ఎల్బీనగర్ ని యోజకవర్గంలో అభివృద్ధి

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్

**జయభేరి, ఎల్బీనగర్ :**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిపిసిసి ప్రచార కమిటీ చైర్మ న్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ వనస్థలిహిల్స్ కాలనీలో మల్ రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారితో కలిసి పర్యటించారు. కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు పనులకు మల్ రెడ్డి రాంరెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటుచేసిన సమావేశంలో మధుయాష్కీ మాట్లాడుతూ.... నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సుధీర్ రెడ్డి విఫలమయ్యారని పేర్కొన్నారు. హుడా చైర్మన్ గా, ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డి ఎల్బీనగర్లో చెరువులు, కుంటలను కబ్జాలు చేసి వేలకోట్లకు ఎదిగాడని, ప్రజా సమస్యలను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిహెచ్ఎంసిలో అభివృద్ధి పనులు సాఫీగా సాగుతున్నాయని, ప్రజలకు ఎక్కడ మౌలిక వసతులు అవసరమో అక్కడ నిధులు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులన్నీ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు మళ్ళించారని పేర్కొన్నారు.

జీవో 118 పేరిట ప్రజలను ఎలా మోసం చేసి ఓట్లు వేయించుకున్నారో ఇప్పుడు ప్రజలకు అర్థమైందని పేర్కొన్నారు. ఈ ప్రాంత ఎంపీగా పనిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వివరించారు.

నివాసయోగ్యమైన ప్రాంతం ఎల్బీనగర్ అని, ఎల్బీనగర్ కు మెట్రో విస్తరణ జరుగుతుందని వివరించారు. హయత్ నగర్ కు పొడిగించడంతోపాటు నాగోల్ నుంచి ఎయిర్పోర్ట్ వరకు పొడిగించడం ద్వారా ఈ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఉందన్నారు. చింతల్ కుంట నుంచి హయత్ నగర్ వరకు మట్టి ఫ్లై ఓవర్లు కాకుండా... మెట్రో తో కూడిన రోడ్డు ఫ్లైఓవర్లని నిర్మించేలా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతోనూ మాట్లాడతామని పేర్కొన్నారు.

ప్రజలు ప్రశాంత జీవనం గడిపేందుకు రోడ్లు, డ్రైనేజీ, మంచినీటితోపాటు ఓపెన్ జిమ్ లు, పార్కులు, యోగ సెంటర్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మల్రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ.. జీవో 118 ద్వారా ప్రజలను సుధీర్ రెడ్డి ఏ విధంగా మోసం చేశారో బయటపడింది అన్నారు. అబద్ధపు, మోసపు మాటలతో కాలం వెళ్లదీస్తున్నాడని, ప్రజలకు చేసిందేమీ లేదు అని విమర్శించారు. కమలానగర్లో రిజిస్ట్రేషన్ల సమస్య ఉంటే మధుయాష్కీ ఆ కాలనీని సందర్శించి పది రోజుల్లోనే సమస్య పరిష్కరించారని వివరించారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తుందని .. మిగిలిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని వివరించారు. చింతలకుంట నుంచి హయత్ నగర్ వరకు 400 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మించాలని తాము కోరుతున్నట్లు వివరించారు. ఆ విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ ని ఆటోనగర్ ఇసుక ఇటుక లారీల అసోసియేషన్ ప్రతినిధులు, వైదేహి నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కమలానగర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్రెడ్డి యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచి కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు పాశం అశోక్ గౌడ్ బుడ్డా సత్యనారాయణ, మెగావత్ గణేష్ నాయక్, పన్యాల జైపాల్ రెడ్డి, కర్మాన్ఘాట్ దేవాలయ డైరెక్టర్లు కంచర్ల కవిత, దిండు ప్రవీణ్ గౌడ్, ఓరుగంటి నరేష్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, భాను, జిహెచ్ఎంసి ఈఈ కార్తీక్, జలమండలి డిజిఎం రాజగోపాల్, ఏఈ విగ్నేశ్వరి, సాయి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ

- ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కార్ లక్ష్యం - బీమిడి జైపాల్ రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, జూన్ 27:**



ప్రజా సంక్షేమమే రేవంత్ సర్కార్ ప్రధాన ఉద్దేశ్యమని , అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శివ శివాని కాలనీ , సింగాయిపల్లిలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట్ గోపాల్ , లతో కలిసి బీమిడి జైపాల్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఇళ్లు రానివారు బాధపడొద్దు,విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు వస్తాయని,ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు.రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రమణ మూర్తి, హౌసింగ్ డీఈ అశోక్, హౌసింగ్ ఏ.ఈ కమలాకర్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, వార్డు ఆఫీసర్లు పురుషోత్తం, రేణుక, ఇందిరమ్మ కమిటి సభ్యులు ఎల్లెంకి భారతి, పారనంది బాల్ రాజు, మహ్మద్ జాఫర్, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, కేశవులు, పనగట్ల శ్రీనివాస్ రెడ్డి, బర్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ గా గుడిపాటి ఏకగ్రీవ ఎన్నిక



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 26 :**

తుర్కపల్లి మండలం వేల్పు పల్లి గ్రామ పాల సంఘం చైర్మన్ గా మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. డైరెక్టర్లుగా ఎన్నబోయిన బిక్షపతి, మురుగు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుడిపాటి హమారసింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దుపై కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి పిలుపు

**జయభేరి, పరవాడ :**



లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె కరపత్రం విడుదల చేసి గురువారం ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద కరపత్రం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు.

కార్మికులకు ఎనిమిది గంటల పనిని 12 గంటలకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు. కార్పొరేట్, పెట్టుబడు దారులకు ఊడిగం చేసే పాలకుల విధానాలు వ్యతిరేకించాలని కార్మిక వర్గానికి గని శెట్టి పిలుపునిచ్చారు.

కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పైలా. పోతి నాయుడు, పి గోవిందరాజు, పైల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఈ సెట్ ఫలితాల విడుదల

**జయభేరి, హైదరాబాద్:**

జేఎన్టీయూ యూనివర్సిటీలో పీజీ.ఈ సెట్ ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రో.బాల కిష్ట రెడ్డి యూనివర్సిటీ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ అరుణ కుమారి గురువారం విడుదల చేసారు. ఈ పరీక్షకు 19 విభాగాలకు గాను 25,335 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 22,983 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 19 విభాగాలలో 21,290 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 92.63 శాతం పాస్ పర్సంటేజ్ గా నమోదు అయింది..

## దొంగ అరెస్టు..20తులాల బంగారం స్వాధీనం

**జయభేరి, సికింద్రాబాద్:**

లింగంపల్లి రైల్వే స్టేషన్ లో సాధారణ తనిఖీల్లో కరడు కట్టిన దొంగ పట్టుబడ్డాడు. నిందితుడి నుండి 20లక్షల విలువైన 20తులాల బంగారం స్వాదీనం చేసుకున్నారు. నిందితుడు చందానగర్ లో పూల వ్యాపారం చేస్తున్న నల్గొండ వాసి బల్ల సాగర్ అనిల్ కుమార్. లింగంపల్లి, కాకినాడ స్పెషల్ రైల్ లోని ప్రయాణికురాలి బ్యాగ్ ను చోరీ చేసాడు. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసుల సంయుక్త తనికీల్లో పట్టుబడినట్లు డీఎస్పీ ఎస్ ఎన్ జావేద్ తెలిపారు.

## రైలు పట్టాలపై కారు.. రీల్స్ పిచ్చి

**జయభేరి, హైదరాబాద్, జూన్ 26:**

పిచ్చి పరాకాష్టకు చేరితే ఇలాగే ఉంటుంది. ఓ యువతి ఎక్కడా చోటు లేదన్నట్లు రైలు పట్టాలపై కారు నడిపింది. ఆమె నిర్వాకం వల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం తలెత్తింది. వికారాబాద్ జిల్లాలోని నాగులపల్లి, శంకర్ పల్లి మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్ చల్ చేసింది. దాదాపు ఏడు కిలోమీటర్ల మేర ఆమె కారు నడిపినట్లు సమచారం. రైలు పట్టాలపై యువతి కారు నడపటాన్ని గుర్తించిన కొందరు ఆమెను వారించారు. ఇలాంటి పిచ్చి పనులు చేస్తే ఆమె ప్రాణాలుతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని స్థానికులు ఆమెను అడ్డగించగా.. చాకుతో వారిని బెదిరించింది. ఆ తరువాత రైలు లోకో పైలట్ గమనించి చివరి నిమిషంలో రైలును ఆపారు. యువతిని స్థానికులు పట్టుకున్నారు. ఆమె చేసిన పిచ్చి పనుల వల్ల దాదాపు 2 గంటలపాటు ఆ మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు యువతిని పట్టుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. శంకర్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఆమెను యూపీకి చెందిన సోనీగా గుర్తించారు. హైదరాబాద్ లోని ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో పని చేసేదని కానీ ఈ మధ్యే ఆమె జాబ్ పోయినట్టు పోలీసులు తేల్చారు. శంకర్ పల్లి నుంచి హైదరాబాద్ వైపుగా రైల్వే ట్రాక్ మీద ఆమె కారు నడిపిందని స్థానికులు చెబుతున్నారు. అయితే యువతి మానసిక పరిస్థితి సరిగ్గా ఉందా, లేక డ్రగ్స్ తీసుకుందా అని అనుమానిస్తున్నారు.

## తిరుమలగిరి ఆర్టీయే కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

**జయభేరి, హైదరాబాద్:**

తిరుమలగిరిలోని ఆర్టిఏ కార్యాలయంలో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి ఏ సి బి అధికారులు కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తిరుమలగిరి ఆర్టిఏ కార్యాలయంలో గత కొంతకాలంగా ఏజెంట్ల ఆగడాలు శృతిమించిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు సుమోటోగా తీసుకొని సోదాలను నిర్వహిస్తున్నారు. దాదాపు 18 మంది ఆర్టిఏ కార్యాలయంలో ఏజెంట్లను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. వారి నుండి సెల్ ఫోన్లు, ఇతరత్రా సమాచారాన్ని అధికారులు సేకరిస్తున్నారు. 18 మంది ఏజెంట్లు కార్యాలయంలో అక్రమంగా వాహనాల లైసెన్సుల జారీ విషయంలో కమిషన్లు తీసుకుంటూ అక్రమ దందాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# డిఫెన్స్ అకాడమి పేరుతో

✍ జయభేరి, నల్గొండ, జూన్ 26:



అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తెరలేపారు. అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది. కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు. ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమీని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం. అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమీకి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతి పెద్ద క్రైమ్ అని చెప్పాలి. ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమీ మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు. ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమీ నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమీ జాగ్రత్త పడుతోంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమీ వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు. జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం. కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మూడు పార్టీల్లోనూ... సమరోత్సాహం

✍ జయభేరి, హైదరాబాద్, జూన్ 26:

తెలంగాణలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి ఏడాది దాటింది. అయినా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. దీంతో కొందరు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. కానీ నిర్వహించలేదు. మళ్లీ కోర్టుకు వెళ్లడంతో కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు రిజర్వేషన్లపై పార్టీల్లో, ఆశవహుల్లో ఉత్కంఠ నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. దీంతో స్థానికంగా నమ్మకమైన, బలమైన నేతలకు పార్టీలు మద్దతు ఇస్తాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ సమరానికి సై అంటున్నాయి. అధికార పార్టీ హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. దీంతో ఎన్నిల్లో పైచేయి సాధించేందుకు మూడు పార్టీలు యతినస్తున్నాయి. పార్టీల గుర్తుపై జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. మెజారిటీ మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు దక్కించుకోవాలని ప్రణాళిక రూపొందిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ మినహా ఏదీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. మహిళలకు రూ.2,500 అందడం లేదు. పింఛన్లు పెరగలేదు. ఇక రైతుభరోసా గత యాసంగి, వానాకాలం కొద్దిమందికే అందింది. ఈ ఖరీఫ్‌లో దాదాపు అందరికీ పెట్టుబడి అందించారు. ఇక రైతు కూలీలకు కూడా ఏటా రూ.12 వేల సాయం కొద్ది మందికే అందుతోంది. దీంతో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఇవి ప్రభావం చూసే అవకాశం ఉంది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు పదేళ్ల పాలన అనుభవం, గత పాలనలో అందించిన సంక్షేమ పథకాలు ప్లస్ పాయింట్. ఇదే సమయంలో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఉంది. దీంతో స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. అయితే ఆ పార్టీలో ఇటీవలి పరిణామాలు, నేతల మధ్య ఐక్యత లేకపోవడం పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ఇక మరో ప్రతిపక్ష పార్టీ అయిన బీజేపీకి గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా పట్టు లేదు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రమే కాస్త పట్టు ఉంది. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో బీజేపీకి పెద్దగా బలం, క్యాడర్ లేవు. అయితే ఇదే సమయంలో పట్టణాల్లో బీజేపీకి యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. యువ ఓటర్లు, హిందువులు బీజేపీ వెంటే ఉంటున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లోనూ గతంకన్నా మెరుగైన ఫలితాలు సాధించాలని కమలనాథులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణన చేపట్టింది. దీని ఆధారంగా వార్డుల విభజన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రణాళిక రూపొందిస్తోంది. అయితే ఈ అంశం కేంద్రం పరిధిలో ఉంటుంది. మరోవైపు రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉంది. ఈ తరుణంలో వార్డుల విభజనకు ఆటంకం కలుగనుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇవ్వాలని భావిస్తోంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నిర్దేశిత రిజర్వేషన్లు సరైన రీతిలో అమలు కావడం ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం లభించనుంది. తెలంగాణ హైకోర్టు తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలను వేగవంతం చేయడమే కాక, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ ఆదేశాలను సకాలంలో అమలు చేయడం ద్వారా స్థానిక పాలనా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా జరిగితే, తెలంగాణలో స్థానిక సంస్థలు మరింత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఉంది.

# మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవ ర్యాలీ

✍ జయభేరి, దేవరకొండ :




దేవరకొండ పోలీస్ శాఖ వారు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, మునగాల కొండలరావు డిగ్రీ కళాశాల, వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ దిండి ఎక్స్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. గంజాయి గుట్కా సిగరెట్ మత్తు పదార్థాలకు అలవాటు పడరాదంటూ నినాదాలు చేస్తూ వివిధ సంఘాలు విద్యార్థులు ర్యాలీ నిర్వహించినారు. అనంతరం RDO రమణా రెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోకూడదని, గంజాయి గుట్కా సిగరెట్ వంటి వాటికి యువత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూసుకోవాలని దేశ భవిష్యత్తు యువత చేతులనే ఉన్నది కాబట్టి వారు సరైన మార్గాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని వారు అన్నారు. మత్తుపదార్థాలు మార్కెట్లో ఎవరైనా అమ్మితే తెలిసిన వెంటనే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ శాఖ వారికి సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో CI నరసింహ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT, CI బిసన్న, MPDO దానియల్ ,MEO మాతృ నాయక్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రవి నాయక్, SI నారాయణ రెడ్డి, సాలకమ్మ, రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్ సింగ్, DSA ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండ్ర సుజిత్, నాగసింహ, అజిస్, నవీన్, యశ్వంత్, ప్రేమ్ కుమార్, అనీల్, సురేష్, అంజి, అఖిల్, సాయి, రాంబాబు, బాబులు యాదవ్, జోయల్, చక్రి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు మునగాల కొండలరావు కాలేజీ విద్యార్థులు వివిధ సంఘాలు నాయకులు అధికారులు విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఏ.ఎస్.పి పి. మౌనిక

✍ జయభేరి, దేవరకొండ :




మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తాత్కాలిక ఆనందం పొందవచ్చేమో కానీ జీవితంలో విలువైన భవిష్యత్తును కోల్పోవడం జరుగుతుందని ఏ ఎస్ పి పి. మౌనిక అన్నారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మత్తుపదార్థాల అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందమైన చక్కటి జీవితాన్ని విద్యార్థులు కొనసాగించాలని తెలిపారు. 13 నుంచి 19 వయసులో తెలియకుండా స్నేహితుల ద్వారా అలవాటు పడిన మత్తుపదార్థాలు ప్రాణాలను హరించి వేస్తాయని ఆమె తెలిపారు. గంజాయి డ్రగ్స్ గుట్కా లాంటి వాటిని పాఠశాల ఆవరణలో పూర్తిగా నిషేధించి ప్రశాంతమైనటువంటి విద్యా లయలుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ సిఐ నరసింహులు, ఎస్సై నారాయణ రెడ్డి , ఇన్చార్జి ప్రిన్సిపాల్ మల్లేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అంజయ్య, నాగరాజు, ప్రవీణ్, కరుణాకర్, శాంసన్, సుజాత, కాలిక్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ

- గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం... షర్మిలా రెడ్డి

✍ జయభేరి, నరసరావు పేట :

పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం నాడు నరసరావుపేటలో జరిగింది. ముఖ్య అతిథిగా పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. విస్తృత స్థాయి సమావేశాల్లో అన్ని సూచనలు పరిగణలోకి తీసుకుంటున్నాం. రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడటం రాజకీయంగా చాలా అవసరం. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే విభజన హామీలు సాధ్యం అవుతాయి. బీజేపీ గడిచిన 10 ఏళ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత. కానీ బీజేపీ రాజధానికి అప్పులు ఇస్తుంది. పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసింది. బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలను టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు తాకట్టు పెట్టాయని అన్నారు. రాష్ట్రంలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయి. బీజేపీ కి రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. బీజేపీని వ్యతిరేకించేది ఒక్క కాంగ్రెస్ మాత్రమే. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతుంది. బీజేపీని ఎదిరించే సత్తా ఉన్నది కాంగ్రెస్ కి మాత్రమే. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతానికి అన్ని వ్యూహాలు రచిస్తున్నాం. గ్రామ స్థాయి నుంచి పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టామని అన్నారు.



# మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన ర్యాలీ

- పాఠశాలల విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ కలసికట్టుగా పని చేయాలి - సీఐ వెంకట్ రెడ్డి

✍ జయభేరి, శామీర్ పేట్, జూన్ 26 :

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా జినోమి వ్యాలీ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి, కొల్తూర్, లాల్ గడి మలక్ పేట్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు విజేత టెక్నో పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను వివరించారు. రోజు రోజుకు మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతుందని దీనిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగించిన మరియు అక్రమ రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 100 నంబర్ కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ప్రత్యూష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగదాంబికా అమ్మవారి ఆశీర్వాదం రాష్ట్ర ప్రజలపై ఉండాలి

- గోల్కొండ కోట అమ్మవారికి కుమ్మరులు తొలి బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాం ఎలిమినేటి సాయి



✍ జయభేరి, కొండమల్లేపల్లి :

గోల్కొండ కోట జగదాంబికా మహంకాళి, ఎల్లమ్మ అమ్మవారి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని కుమ్మరి శాలివాహన యువజన సంగం రాష్ట్రఅధ్యక్షుడు ఎలిమినేటి సాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని గోల్కొండ కోటలో జగదాంబికా మహాకాళి, ఎల్లమ్మ అమ్మవారికి తొలి బోనం సమర్పించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ ఆహ్వానం మేరకు గోల్కొండ కోట వెళ్లిన ఎలిమినేటి సాయి మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించుకునే బోనాల పండుగను ముందుగా గోల్కొండ కోట నుండి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఇక్కడ ముందుగా కుమ్మరులు అమ్మవారికి మట్టి కుండలో బోనాన్ని సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. పూజా కార్యక్రమాలతో ప్రజలలో భక్తి భావాలు పెరిగి సన్మార్గంలో నడిచేందుకు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏరుకొండ రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 26 :

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బోయిని సుజాత ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల కనుకరాజు, బోయిని క్రాంతి, రామ్ రెడ్డి, బోయిని కైలాసం పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



✍ జయభేరి, తుర్కపల్లి, జూన్ 26 :

విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిస కాకూడదని, యువత వీటికి దూరంగా ఉండాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఆవరణలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటు వల్ల ఏర్పడే దుష్పరిణామాలను ప్రతిబింబించే పోస్టర్ను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులచే మాదకద్రవ్యాల నిరోధకంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు మహేష్, సతీష్, రోజా రమణి, సునీత, నవీన్, చంద్ర రెడ్డి, మధు, రమేష్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# దిల్ రాజు వార్నింగ్ !

## ఆ పని చేస్తే ఏ సెలబ్రిటీని అయిన ఇండస్ట్రీ నుండి బహిష్కరిస్తాం..


ప్రపంచ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం రోజును పురస్కరించుకుని చేపట్టిన అవగాహన కార్యక్రమంలో రామ్ చరణ్, విజయ్ దేవరకొండతో పాటు దిల్ రాజు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన రామ్ చరణ్ తండ్రిగా నాకు భయమేస్తుంది. మాదక ద్రవ్యాల వలన రేపు పొద్దున్న మా పిల్లల్ని బయటకి పంపించాలంటే టెన్షన్‌గా ఉంది. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయి. పొద్దున్నే లేచి వ్యాయామం చేసి, ఆ తర్వాత మన వర్క్ పూర్తి చేసి, ఇంటికి వచ్చి ఓ ఆట ఆడుకుని, ఫ్యామిలీతో టైం స్పెండ్ చేయడంలో ఎంతో హై ఉంటుందని అన్నాడు. ఇక విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. మనకి మన హెల్త్ చాలా ముఖ్యం. ఆరోగ్యం సరిగా లేకపోతే ఏమీ చేయలేం. యువతని పాడు చేస్తే ఒక దేశాన్ని పాడు చేసినట్టే అని విజయ్ అన్నారు. ఒక్కసారి డ్రగ్స్‌కి అలవాటు పడితే ఇంకా జీవితంలో మరో లక్ష్యం అంటూ ఏది ఉండదు. మన దేశం మనం నెంబర్ వన్ లో ఉండాలంటే మాదకద్రవ్యాలని మన చెంతకి రానివ్వకూడదు అని విజయ్ పిలుపునిచ్చారు. ఇక దిల్ రాజు మాట్లాడుతూ..మలయాళ చిత్ర పరిశ్రమలో డ్రగ్స్ వినియోగం నిర్ధారణ అయితే, సంబంధిత వ్యక్తులను పరిశ్రమ నుంచి బహిష్కరిస్తారు. తెలుగు పరిశ్రమలో కూడా అలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఇది సమాజానికి బలమైన సందేశాన్ని ఇస్తుంది అని దిల్ రాజు అన్నారు. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో చర్చించి, ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతివ్యక్తి తనవంతు పాత్ర పోషించాలి అని పిలుపునిచ్చారు దిల్ రాజు. నేను గాని నా కుటుంబ సభ్యులు గానీ నాకు తెలిసిన వాళ్ళు కానీ ఎవరు కూడా మాదకద్రవ్యాలు తీసుకోకుండా నేను నా వంతు ప్రయత్నం చేస్తాను. నాలాగే మీరందరూ కూడా ప్రతిజ్ఞ తీసుకుంటే మన తెలంగాణ రాష్ట్రం మొత్తం మాదకద్రవ్యాలు లేకుండా నిర్మూలించగలుగుతాం అని స్పష్టం చేశారు దిల్ రాజు.

# IMAX థియేటర్లలో వార్ 2



దేశంలోనే అతిపెద్ద సినిమాటిక్ ఫ్రాంచైజీలకు కేరాఫ్ అడ్రెస్‌గా నిలిచిన చిత్రం యష్‌రాజ్ ఫిల్మ్స్ నుంచి వస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ ఆఫ్ ది ఇయర్ 'వార్ 2'. బ్లాక్‌బస్టర్ 'వార్' చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రంలో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకుడు.
కియారా అద్వానీ కథానాయిక. అగస్ట్ 14న IMAX థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. విడుదలకు ఇంకా 50రోజులే ఉండటంతో గురువారం ఈ సినిమాకు చెందిన సరికొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. హృతిక్, ఎన్టీఆర్, కియారా అద్వానీలపై విడివిడిగా రూపొందించిన ఈ పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచేలా ఉన్నాయని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో కూడా భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# తమన్నా మాజీ ప్రియుడితో డేటింగ్..



దంగల్ బ్యూటీ ఫాతిమా సనా షైఖ్. వీరిద్దరు కలిసి పలుమార్లు కనిపించడంతో ఇద్దరు ప్రేమలో ఉన్నారని నెటిజన్స్ అభిప్రాయపడ్డారు. గత వారం రోజులుగా ఈ ప్రచారం తెగ వైరలవుతుంది. ఈ క్రమంలో తాజాగా హీరోయిన్ ఫాతిమా తన గురించి వస్తున్న వార్తలపై స్పందించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫాతిమా.. అందులో మాట్లాడుతూ.. ప్రేమలో ఉన్నప్పుడు ఇద్దరు సమాన గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని.. ఒకరు చెప్పేది మరొకరు వినాలని అన్నారు. ఫాతిమా మాట్లాడుతూ.. "ప్రేమలో ఉన్నప్పుడు కొన్ని కొన్నిసార్లు ఒకరి కోసం మరొకరు కాంప్రమైజ్ కావాలి. మిమ్మల్ని మీరు కోల్పోకుండా మీ అనుబంధాన్ని ముందుకు నడిపించారు. అప్పుడే ఆ బంధం కొనసాగుతుతంది. అలాంటి వ్యక్తి మాత్రం నా జీవితంలో ఎవరూ లేరు. మంచి వాళ్లు కేవలం సినిమాల్లోనే ఉంటారు" అంటూ చెప్పుకొచ్చింది. దీంతో విజయ్ వర్మ, ఫాతిమ ప్రేమాయణం పై క్లారిటీ వచ్చేసింది. అలాగే తన అనారోగ్య సమస్యల గురించి సైతం ఫాతిమా ఆసక్తికర విషయాలు బయటపెట్టింది. తనకు మూర్ఛ వ్యాధి ఉందని.. అమెరికా వెళ్తున్న సమయంలో విమానంలోనే తనకు మూర్ఛ వచ్చిందని.. దీంతో తనను ఎయిర్ పోర్ట్ హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స అందించారని చెప్పుకొచ్చింది. మూర్ఛ తగ్గకపోవడంతో ఎక్కువ డోసు ఇచ్చారని.. దీంతో తన శరీరంపై ఎఫెక్ట్ అయ్యిందని తెలిపింది. బెడ్ రెస్ట్ తీసుకోక తప్పలేదని.. అప్పుడు తన చేతిలో రెండు సినిమాలు ఉన్నాయని తెలిపిందే. తన అనారోగ్యం కారణంగా షూటింగ్స్ క్యాన్సిల్ చేసుకోవాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది. తనకున్న వ్యాధి గురించి అందరికీ చెప్పాలని డిసైడయ్యానని.. అందుకే తనకు ఫిట్స్ వస్తాయని చెప్పినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె మాధవన్ జోడిగా ఆప్ జైసా కోయ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా జూలై 11న నెట్ ఫ్లిక్ లో విడుదల కానుంది.


# సోషల్ మీడియా ముద్దుగుమ్మ..!

బోయపాటి డైరెక్షన్ లో స్కంద అనే సినిమా చేశాడు రామ్. ఈ సినిమాలో రామ్ కు జోడీగా శ్రీలీల కథానాయికగా అలరించింది. బోయపాటి శ్రీను, రామ్ కాంబోలో వచ్చిన ఈ సినిమా మాస్ ఆడియన్స్ ను ఆకట్టుకుంది. రామ్ కెరీర్ లోనే తొలి పాన్ ఇండియా సినిమాగా వచ్చిన ఈ చిత్రం రామ్ కెరీర్ లోనే అత్యధికంగా ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఈ మూవీలో రామ్ పోతినేని చెల్లిగా ఓ అమ్మాయి కనిపించింది. సోషల్ మీడియా ఫాలో అయ్యేవారికి ఆమె కచ్చితంగా తెలిసే ఉంటుంది. ఆ అమ్మాయి పేరు అమృత చౌదరి. పక్కా తెలుగమ్మాయి. భీమవరంలో జన్మించిన అమృత.. కాలేజీ డేస్ లోనే యాక్టింగ్ తన టాలెంట్ చూపించింది. ఆ తర్వాత ఇన్ స్టా రీల్స్ ద్వారా ఫేమస్ అయ్యింది. ఇక పలు షార్ట్ ఫిలింస్, కవర్ సాంగ్స్ లో యాక్ట్ చేసింది. దీంతో అటు సినిమా ట్రయాల్స్ చేస్తోంది. ఈ క్రమంలోనే స్కంద చిత్రంలో హీరోకు చెల్లిగా నటించే ఛాన్స్ కొట్టేసింది. అలాగే రివైండ్ అనే సినిమాలోనూ నటించింది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాల యాక్టివ్ గా ఉంటుంది. తన అందచందాలతో కుర్రకారు మతిపోగొడుతోంది ఈ చిన్నది. రెగ్యులర్ గా గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నామధ్య ఈ భామ బెట్టింగ్ యాప్ ప్రమోట్ కేసులో చిక్కుకుంది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారి పై పోలీసులు కేసులు నమోదు చేసి విచారిస్తున్నారు. ఆ లిస్ట్ లో అమృత చౌదరి పేరు కూడా ఉంది. ఇక సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ షేర్ చేసే ఫోటోలకు యమా క్రేజ్ ఉంది. తాజాగా ఈ బ్యూటీ తన అందాలతో అదరగొట్టింది.



# కన్నప్ప టీమ్‌కి ఆల్ ది బెస్ట్ చెప్పిన మంచు మనోజ్





మంచు విష్ణు, మోహన్ బాబు, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్ ప్రధాన పాత్రలుగా రూపొందిన చిత్రం కన్నప్ప. కొన్నేళ్లుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిన ఈ చిత్రం రేపు గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. పలువురు ప్రముఖులు కూడా ఈ సినిమా మంచి విజయం సాధించాలంటూ ట్వీట్స్ చేస్తున్నారు. ఇదే సమయంలో మంచు మనోజ్ కన్నప్ప టీంకి ఆల్ ది బెస్ట్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది.
మంచు మనోజ్ తన ట్వీట్‌లో, కన్నప్ప టీమ్‌కు నా శుభాకాంక్షలు. ఈ సినిమా కోసం మా నాన్నగారు (మోహన్ బాబు), ఆయన బృందం ఎన్నో సంవత్సరాలుగా ఎంతో ప్రేమతో, అంకితభావంతో పనిచేశారు. ఈ సినిమా అద్భుతమైన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే విధంగా నా లిటిల్ చాంప్స్ అరియానా, వివియానా, అవ్రామ్‌లు (మంచు విష్ణు పిల్లలు) వెండితెరపై మంచి జ్ఞాపకాలను పంచుకోనుండటం చూడటానికి నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను అని మనోజ్ రాసుకొచ్చాడు. ఇటు, తనికెళ్ల భరణి గారి గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, తనికెళ్ల భరణి గారి జీవితకాల స్వప్నం రేపు సాకారం కాబోతున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది అంటూ మనోజ్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.
అంతే కాకుండా, ఈ సినిమాలో నటించిన పలువురు సినీ దిగ్గజాలకు కూడా మంచు మనోజ్ కృతజ్ఞతలు తెలిపారు. మంచి హృదయం ఉన్న ప్రభాస్ గారికి, దిగ్గజాలు అయిన మోహన్‌లాల్ గారికి, అక్షయ్ కుమార్ గారికి, ప్రభుదేవా గారికి, ఈ సినిమాను ప్రేమతో, నమ్మకంతో ఆదరించిన ప్రతి ఒక్కరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు. మీరందరూ వెండితెరపై ప్రకాశించడం చూడాలని ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను అని రాసుకొచ్చారు. ఈ ప్రయాణాన్ని పరమశివుడు తేజస్సు, ప్రేమతో ఆశీర్వదించాలి అని తెలిపాడు. అయితే, ఈ ట్వీట్‌లో మనోజ్ తన తండ్రి, విష్ణు పిల్లలు, చిత్రంలోని ఇతర ప్రముఖుల పేర్లను ప్రస్తావించినప్పటికీ, తన సోదరుడు మంచు విష్ణు పేరును ఎక్కడా పేర్కొనకపోవడం గమనార్హం. దీనితో, వీరిద్దరి మధ్య సంబంధాలు అంతగా స్నేహపూర్వకంగా లేవనే అనుమానాలు నెటిజన్లలో వ్యక్తమవుతున్నాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com